అనాథాశ్రమానికి వితరణ

సరకులు అందజేస్తున్న సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు

జగద్గిరిగుట్ట, జనవరి 28: సామాజికబాధ్యతతో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పలువురు అన్నారు. జగద్గిరిగుట్ట సమీపం వెంకటేశ్వరనగర్‌లోని నయశ్రీ అనాథాశ్రమానికి గచ్చిబౌలికి చెందిన సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు ఆదివారం నెలకు సరిపడా నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడి చిన్నారులతో ఆటలు ఆడించి.. పండ్లు పంపిణీ చేశారు. భవిష్యత్‌లోనూ మౌలికవసతులు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపురపు సురేశ్, సింధూ, గౌతమి, గోపీకృష్ణ, వెంకటేశ్, కార్తీక్ పాల్గొన్నారు.

హాకీ పటిష్టతకు కృషి చేస్తా..

మాదాపూర్, జనవరి 28: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాకీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ అన్నారు. హుడా కాలనీలోని ఆయన నివాసానికి హైదరాబాద్‌కు చెందిన పలువురు హాకీ క్లబ్ కెప్టెన్లు ఆయన నివాసాకి వెళ్లి కలిశారు. హాకీ క్రీడా పటిష్టతతో పాటు సదుపాయాలను కల్పించాలని కోరుతూ కొండా విజయ్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురునానక్ హాకీ క్లబ్ అధ్యక్షుడు గురుబచన్ సింగ్, రంజిత్ సింగ్, జలపిర్ సింగ్, కోచ్ తారా సింగ్ ఉన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తాం..

• ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 28: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటి వరకు పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. ఆదివారం జీడిమెట్ల దండిముడి ఎన్‌క్లేవ్‌లోని తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చిస్తామన్నారు. కాలనీలో మౌలిక వసతులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీరోడ్డు, కమ్యూనిటీహాల్ అదనపు ఫ్లోర్ నిర్మాణం చేపట్టాలని సూరారం డివిజన్ వేమనరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తి చేయగా, నాలాపై ఎటువంటి మూతలేకపోవడంతో దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని, సమస్యకు పరిష్కారం చూపాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కౌసల్యనగర్ వాసులు కోరారు. కాలనీల్లో సీసీ రోడ్డు పనులు చేపట్టాలని గాజులరామారం డివిజన్ హెచ్ఐఎల్ ఏరోనాటికల్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులుగాజులరామారం డివిజన్ హెచ్ఐఎల్ ఏరోనాటికల్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రాలు ఇచ్చారు. వీటిపై స్పందించిన ఎమ్మెల్యే.. సకాలంలో పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, తదితరులు

జయభేరి ఎన్‌క్లేవ్‌లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తదితరులు

కొంపల్లి మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశాం

కొంపల్లి మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, ఇంకా మిగిలి ఉన్న సమస్యలను కూడా పరిష్కరించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి జయభేరి ఎన్‌క్లేవ్‌లో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

• సుభాష్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అడప శేషు ఆధ్వర్యంలో స్థానిక పోచమ్మ తల్లి దేవాలయంలో మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ భారీ మెజార్టీతో గెలుపొందాలని వారు మొక్కుకున్నారు. ఆ మొక్కులను ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి 108 కొబ్బరి కాయలు కొట్టి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి రావు, సీనియర్ నాయకులు బలరాంరెడ్డి, బిజిలి సాంబయ్య, ఇస్మాయిల్, అనూక్, బస్వరాజు, కటింగ్ శీను, దుబాయ్ శ్రీను, సంతోష్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిధుల కోసం పోరాడుతా: ఎమ్మెల్యే గాంధీ

విజయనగర్ కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జనవరి 28: ప్రతిపక్షంలో ఉన్నా.. తనది ప్రజా పక్షమేనని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ విజయనగర్, శేరిలింగంపల్లి డివిజన్ గోపీనగర్ కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీవాసులు ఆదివారం ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనుల కోసం నిధులకై ప్రభుత్వంతో పోరాడుతానన్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వరద నీటి కాలువలు.. వంటి పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జ్ఞానం సంతోషాన్నిస్తుంది

మాదాపూర్, జనవరి 28: నిజాంపేట విజ్ఞాన్స్ బోట్రీ స్కూల్ 29వ వార్షికోత్సవ ముగింపు వేడుకలను ఆదివారం కొండాపూర్‌లోని వరల్డ్ వన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ హాజరయ్యారు. విజ్ఞాన్ సంస్థల చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ రాణి రుద్రమదేవితో కలిసి ఆయన ఆదివారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి జీవితం.. పరమార్థం సంతోషంగా ఉండాలంటే ఆటలు, సినిమాలు మొదలైనవని అనుకుంటారని, జ్ఞానం సంతోషాన్ని ఇస్తుందన్నారు. అనంతరం విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ.. నలుగురితో కలిసి మాట్లాడే అవకాశాన్ని పిల్లలకు కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు వారి వారి ప్రతిభను కనబరుస్తూ గిటార్, వయోలిన్, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఇచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి చలమేశ్వర్

సమ్మెను విజయవంతం చేయాలి

దుండిగల్, జనవరి 28: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె 'గ్రామీణ బంధు'ను విజయవంతం చేయాలని పలు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఆదివారం షాపూర్‌నగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ నేతలు, కార్యకర్తల సదస్సు జరిగింది. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణబంధు సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనేలా చైతన్యవంతులను చేయాలన్నారు. సీఐటీయూ నాయకులు కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అశోక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ప్రవీణ్‌తో పాటు నాయకులు లింగస్వామి, చంద్రశేఖర్, సుంకిరెడ్డి, కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు

కాలానికి అనుగుణంగా.. విద్యాబోధన ఉండాలి: డా.వీరేంద్ర చిన్నోజు

దేశరక్షణ కోసం జవాన్లు చేస్తున్న త్యాగాన్ని తమ ప్రదర్శనతో కళ్లకు అద్దినట్లు చూపించిన విద్యార్థులు

కుత్బుల్లాపూర్, జనవరి 28: మారుతున్న కాలంతో పాటు పెరిగిన సాంకేతిక నైపుణ్యతను దృష్టిలో పెట్టుకొని పిల్లల మనోవికాసానికి అనుగుణంగా విద్యాబోధనాలు కొనసాగించాలని డా.వీరేంద్ర చిన్నోజు అన్నారు. అక్షర ఇంటర్నేషనల్ సుచిత్ర పాఠశాల వార్షికోత్సవం చింతల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా డా.వీరేంద్ర చిన్నోజు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, పాఠశాల చైర్మన్ జగన్‌మోహన్‌రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫైనాన్స్ డైరెక్టర్ రామారావు, పాఠశాల ప్రిన్సిపాల్ జానకి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాలుగేండ్ల పదవీకాలం పూర్తి చేసిన..

నిజాంపేట మేయర్‌కు అభినందనలు

దుండిగల్, జనవరి 28: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా నాలుగేండ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డికి పార్టీ శ్రేణుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఆదివారం బాచుపల్లి హిల్‌కౌంటీలోని మేయర్ నివాసానికి వెళ్లి.. మేయర్ దంపతులు కొలన్ నీలా, గోపాల్‌రెడ్డిని అభినందించారు. ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించిన నేతలు, కార్యకర్తలు, ప్రజలతో పాటు అధికారులకు నీలారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వసతుల కల్పనకు కృషి: కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్, జనవరి 28: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, 20వ వార్డు, బొరంపేట ఇందిరమ్మ కాలనీలో రూ.38 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మురళీయాదవ్, శ్యాం, బాబు, లక్ష్మణ్, దిలీప్, పార్వతీ, గోపీ పాల్గొన్నారు.

• కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

నీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మూసాపేట, జనవరి 28: ఉచిత వైద్య శిబిరాలను బస్తీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. మూసాపేట నవయువక యూత్ అసోసియేషన్, మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రావణ్‌కుమార్ హాజరై ప్రారంభించారు. వైద్యులు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, శ్రీనివాస్, బాబూరావు, రాజు, రాము, వెంకటస్వామి, జైరాజ్, శ్యామల, సుజాత, పద్మ, శిరీష, శివానీ పాల్గొన్నారు.

తూము శ్రావణ్‌కుమార్‌కు పరీక్షలు చేస్తున్న వైద్యులు

మౌలిక వసతుల

కల్పనకు కృషి

స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ జగన్, నేతలు

జగద్గిరిగుట్ట, జనవరి 28: డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట అంజయ్యనగర్‌లో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, గురవయ్య, బాబు, పాపిరెడ్డి, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్, జనవరి 28: కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ నేత జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట, ఆదిత్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన ఆదివారం కాలనీలో పర్యటించి, సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కాలనీ ప్రతినిధులు వెంకటరెడ్డి, భరత్, భగవాన్, రావు, సాయి, వాసు, లక్ష్మణ్, వెంకట్, నాగేశ్వర్ రావు, సంజీవరెడ్డి, వీరేందర్, జీవీ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీకాంత్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

• శేరిలింగంపల్లి డివిజన్‌కు చెందిన శ్రావణ్ చారికి అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం నుంచి మంజూరైన రూ.1.50 లక్షల ఆర్థిక సాయం మంజూరు పత్రాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదివారం అందజేశారు.

ఆదిత్యనగర్, అడ్డగుట్ట కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత జగదీశ్వర్ గౌడ్

విద్యుత్ సరఫరాలో అంతరాయం

బాలానగర్, జనవరి 28 : 11 కేవీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని సెంట్రల్ బ్రేక్ డౌన్ ఏడీఈ (సీబీడీ ఏడీఈ) పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ బాలానగర్, సాక్షి, ఓబులమ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సిఫ్కో, శివాలయం, వండర్ ప్లాస్టిక్స్, సమతానగర్, ఎస్‌వీసీఐ, గణేశ్‌నగర్ ఫీడర్ల పరిధిలోని శివశంకర్‌నగర్, బాలానగర్ వీఆర్ఎల్ లార్జ్ స్టిక్స్, బాలానగర్ మెయిన్‌రోడ్డు, సీఐటీడీ బాలానగర్, ఓబులమ్, సాక్షి, శివాలయం, వండర్ ప్లాస్టిక్స్, సమతానగర్, ఐడీపీఎల్ సబ్‌స్టేషన్, బాలానగర్, బిగ్ బాస్కెట్, ఏజే పాలిమర్స్, టిబ్కో, సుదర్శన్ ఎంటర్ ప్రైజెస్, దిల్‌కుశ్‌నగర్, గణేశ్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లోకేశ్ మిషన్స్, శ్రీరామ., చింతల్ ఫీడర్ల పరిధిలోని సీఐఈ బాలానగర్, శ్రీరామ, శ్రీనివాసా ఎంటర్ ప్రైజెస్, ఎంటీఏఆర్ టెక్నాలజీస్, శ్రీరామ, అండ్ ఉషా కంపెనీ, డిలక్స్ పెయింట్స్, హెచ్ఎంటీ మెయిన్‌రోడ్డు, సిటీ సర్కిల్, ద్వారకాపురి ఆలయం (అయ్యప్పస్వామి ఆలయం సైడ్) సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది.

11కేవీ భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో..

మియాపూర్, జనవరి 28 : 11 కేవీ భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో భాగ్యనగర్ కాలనీ, తరుణి సూపర్ మార్కెట్ లైన్, అల్లూరి ట్రేడ్ సెంటర్ ప్రాంతాల్లో సోమవారం ఉదయం 10.30– 12.30 వరకు, 11 కేవీ ఆదిత్యనగర్ ఫీడర్ పరిధిలోని ఆదిత్యనగర్, శుభోదయ కాలనీ, ప్రసాద్ హాస్పిటల్ వెనుక వైపు, హెచ్ఎంటీ హిల్స్ కాలనీ ప్రాంతాల్లో 2.30– 4.30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ షాబాజ్ తెలిపారు. 11 కేవీ మైత్రీనగర్ ఫీడర్ పరిధిలో మైత్రీనగర్, ఇండస్ట్రియల్ ఏరియా , విజ్ఞాన్‌పురి కాలనీ, సాయిబాబానగర్ ప్రాంతాల్లో ఉదయం 10.30– 12.30 వరకు.. 11 కేవీ పాపిరెడ్డి నగర్ ఫీడర్ పరిధిలో పాపిరెడ్డినగర్, ప్రగతీనగర్, రామకృష్ణనగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 – 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ శరత్ బాబు తెలిపారు.

కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలో..

కొండాపూర్, జనవరి 28: కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులతో సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిద్ధిక్‌నగర్, అంజయ్యనగర్, రాజీవ్‌నగర్, రోలింగ్ హిల్స్, వైట్ ఫీల్స్, మీనాక్షి బాంబుస్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిల్పా పార్కు కాలనీలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 28 : బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఎర్పడుతుందని ఏఈ శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ అంకుర్ వైద్యశాల పరిసర ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

33/11 కేవీ బహదూర్‌పల్లి సబ్‌స్టేషన్..

దుండిగల్, జనవరి 28: 33/11 కేవీ బహదూర్‌పల్లి సబ్‌స్టేషన్, 11కేవీ లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ, విశ్వకర్మకాలనీ, సూరారం విలేజ్, అయ్యప్పసొసైటీ తదితర ప్రాంతాల్లో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయికిరణ్ తెలిపారు.

ప్రగతినగర్ పరిధిలో...

33/11కేవీ ప్రగతినగర్ సబ్‌స్టేషన్, 11కేవీ డాక్టర్స్ కాలనీ ఓవర్‌హెడ్ ఫీడర్ పరిధిలోని శిల్పా లేఅవుట్, ఎన్ఏఎన్ కన్వెన్షన్, కెనరాబ్యాంక్ ఏరియా, డాలర్‌హోమ్స్ ఏరియా తదితర ప్రాంతాలల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ.డేగ సమ్మయ్య ప్రకటనలో తెలిపారు.

మల్కాజిగిరి పార్లమెంట్‌కు శంభీపూర్‌రాజు పోటీచేయాలి

దుండిగల్, జనవరి 28: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును ఆదివారం ఆయన కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సోమేశ్‌యాదవ్, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలోని వివిధ డివిజన్లకు చెందిన అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్ మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయాలని శంభీపూర్ రాజును కోరారు.

సమస్యలు పరిష్కరించిన విద్యుత్ శాఖ

మాదాపూర్, జనవరి 28: హఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని ఆర్‌టీసీ కాలనీలో ఆదివారం విద్యుత్ శాఖ అధికారులు పర్యటించి.. కాలనీ ప్రతినిధులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల పరస్పర చర్య కార్యక్రమంలో భాగంగా సైబర్ సిటీ సర్కిల్ ఎస్ఈ వెంకన్న, గౌచ్చిబౌలి డీఈ గోపాలకృష్ణ, ఏడీఈ శ్యామ్ ప్రసాద్, చందానగర్ ఏఈ రాజేందర్ ఆదివారం ఆర్‌టీసీ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించారు. కాలనీలో విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని, తక్షణమే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీసీ కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న విద్యుత్ శాఖ అధికారులు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట రూ.19, వంకాయ 13, బెండకాయ 40, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజి 19, ఫ్రెంచ్ బీన్స్ 35, క్యారెట్ 18, కాలీఫ్లవర్ 18, దొండ 26, చిక్కుడు 23, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 15, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీరా 18, దోసకాయ 23, సోరకాయ 11, పొట్లకాయ (1) 15, కందగడ్డ 55, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 19, చింతకాయ 40, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 60, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 21, గుమ్మడికాయ 23, నిమ్మకాయలు(12) 32 నుంచి 36, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చిబఠాని 43, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 280, అల్లం 140, వెల్లుల్లి 320, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

నేడు కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ప్రజావాణి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 28 : కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఓ ప్రకటనలో తెలిపారు. మూసాపేట లోని కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ఆయా సర్కిళ్ల పరిధిలోని ప్రజలు.. స్థానిక సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

మురుగు సమస్య పరిష్కరించాలి

కార్పొరేటర్ సబీహాబేగంకు వినతిపత్రం ఇస్తున్న బస్తీవాసులు

అల్లాపూర్, జనవరి28: రాజీవ్‌గాంధీనగర్ ఈ–బ్లాక్‌లో మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీ ఈ–బ్లాక్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సలావుద్దీన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఆదివారం డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగంకు వినతిపత్రం ఇచ్చారు. సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పర